తులారాశి ఫలితములు

ఈరాశి వారికి గురువు మే15 నుండి భాగ్యస్థానమైన మిధునరాశి రజితమూర్తి గానూ శుభుడు గాను పిదప అక్టోబర్ 18 నుండి డిసెంబర్ 05 వరకు రాజ్యంలో అతిచారంలో సువర్ణమూర్తిగా అశుభుడుగాను ఆపై వత్సరాంతం భాగ్యమందు లోహమూర్తిగా శుభుడుగా సంచరించును.

శ్లో॥ అర్థంచ స్వకులాచారః గృహలాభంచ సుభోజనం

నిత్య స్త్రీజన సంపర్కః నవమస్తే భవేద్గురౌ ||

గురువు నవమ స్తానమున వున్న ధనలాభమును, కులాచారములయందు శ్రద్ధ, గృహలాభమును, భోజన సౌఖ్యము, స్త్రీసౌఖ్యము కలుగును.

శ్లో॥ ధనధాన్యాభివృద్ధించ బంధు సంతోషం వర్ధనం |

స్త్రీ సౌఖ్యం గృహనిర్మాణం షష్ఠస్థానగతశ్శనిః ॥

శని ఈవత్సరమంతా షష్ఠస్థానమందు సువర్ణమూర్తిగా సంచారం వలన ధనధాన్యావృద్ధియు, బంధుమిత్ర సమాగమము, నూతన గృహనిర్మాణము, స్త్రీసౌఖ్యము, సంతోషము మొదలగు శుభ ఫలితములు కల్గును.

రాహువు మే 18 నుండి వత్సరాంతం వరకు పంచమమందు లోహమూర్తిగా అశుభుడు గా సంచారం వలన సంతానంతో విరోధము, ప్రభు సన్మానం, అకాలభోజనం మొదలగు అశుభ ఫలితములు కల్గును.

కేతువు మే 18 నుండి వత్సరాంతం వరకు లాభమందు లోహమూర్తిగా శుభుడుగా సంచారం వలన పశులాభం, భోజన సౌఖ్యం, నూతన వస్త్రుప్రాప్తి, సుగంధ ద్రవ్యముల ప్రాప్తి, ధన లాభమును కల్గును. మిగతా గ్రహములు రవి-బుధ-శుక్ర-కుజులు శుభాశుభ మిశ్రమంగా సంచారం వలన ఈ రాశివారికి ఈ వత్సరం చాలా అనుకూల గ్రహసంచారం ఉన్నందున అన్ని వర్గాల వారికి తమతమ వ్యాపారాలు లాభముగా వుండును . సానుకూలమైన ఫలితాలు ఆశించవచ్చు. ఆత్మ విశ్వాసం, సహనం కలిగిన స్వభావంలో సున్నితత్వాన్ని కలిగి ఉంటారు. ఆదాయానికి తగిన ఖర్చు. ఉద్యోగం చేసేవారి కృషికి తగిన గౌరవం ఉంటుంది. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు మరియు తోబుట్టువులతో సంబంధాలు సంతృప్తి కరంగా ఉంటాయి. సంతానం లేని వారికి ఇది సంతానాన్ని పొందే అనుకూల సమయం . కుటుంబ సభ్యులతో మంచి సామరస్య వాతావరణం పెరుగుతుంది.

సంవత్సరారంభం నుండి శని సంచారం అనుకూలమైనదిగా భావిస్తారు. వృత్తి ఉద్యోగాలలో నిజాయితీగా పనిచేసి అందరి మన్ననలను పొందుతారు. జూలై నుండి నవంబర్ వరకు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఆరోగ్య విషయానికొస్తే ఉదర సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పంచమ స్థానంలో రాహువు సంచారం వలన మంచి ఫలితాలను ఇస్తుంది. సృజనాత్మకంగా ఆలోచించి కష్టంగా ఉండే పనిని సులభంగా చేయగలుగుతారు. మీ తెలివితేటలు అభివృద్ధి చెందుతాయి. మీ జ్ఞాపకశక్తి పదునుగా ఉంటుంది. డబ్బు సంపాదించడానికి కొత్త మార్గాలను అన్వేషించవచ్చు కానీ, బెట్టింగ్, జూదం, లాటరీ వంటి వాటికి దూరంగా ఉండాలి. ఏకాదశ స్థానమందు కేతువు సంచారం కూడా శుభప్రదంగా

భావించవచ్చు. కాబట్టి ఇది మీకు ప్రయోజనకరంగా ఉండే అవకాశం ఉంది. ఉద్యోగులకు జీతాలలో వృద్ధి, బోనస్ లాంటి ఆర్థిక చేయూత అందుతుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగావకాశాలు ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో లాభిస్తాయి. పశుసంపద వృద్ధిలో ఉన్నందున డైయిరీ వ్యాపారం మంచి లాభాలనిస్తుంది. విద్యార్థులకు స్వల్పశ్రమచే విజయపథం చేరుకొంటారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. రాజకీయ నాయకులకుల పదోన్నతులు, మంచి అవకాశాలు లభిస్తాయి. చిరువ్యాపారాలు సానుకూలం అయినందున మంచి లాభాలు పొందగలరు. సంతాన విరోధము ఆస్థిపంపకాల గొడవలు, బంధుజన విరోధమును ఎదుర్కొంటారు. శుభకార్యములు, వివాహ యత్నాలు ఫలిస్తాయి. కుటుంబ ఆరోగ్యం బాధించినా త్వరలో కోలుకుంటారు. షేర్ మార్కెట్ మామూలు లాభాలనిస్తుంది. తులా రాశి వారు ఈ సంవత్సరం శ్రీవిష్ణు గణపతి ఆరాధనలు చేయుటచే సమస్యలను అధిగమించి మరిన్ని సత్ఫలితాలను పొందుతారు. ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 6.

నెలవారీ ఫలితములు

**2025 ఏప్రిల్** - ఈ నెలలో మీరు యోగా, ధ్యానం, మరియు ఆరోగ్య పద్ధతులను పాటిస్తారు. ఇవి మీ మానసిక ప్రశాంతత, శారీరక ధృఢత్వం, మరియు ఆయుర్వృద్ధికి తోడ్పడతాయి. మీరు నిత్య యవ్వనంగా, ఆనందభరితమైన ముఖకాంతితో కనిపిస్తారు. ఇది మీ ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రతీకగా ఉంటుంది. ధాన్యము - ఆహారపదార్థాలు - హొటళ్ళు - భూక్రయ విక్రయాలు- ఫ్యాన్సీ - నాటకరంగం - మందుల వ్యాపారాలు లాభాలనివ్వవు. మిగతా వ్యాపారాలు ఆశించిన లాభాలనిస్తాయి. ఈ నెల మీ ఆరోగ్య పరిరక్షణ పద్ధతులు మీకు దీర్ఘాయుష్షు అందించగలవు. నిత్య వ్యాయామం, ఆహార నియమాలు, మరియు మానసిక స్థిరత్వం ఆయుర్వృద్ధికి దోహదం చేస్తాయి. షేర్ మార్కెట్ లాభించదు

**2025 మే** - .మీ వ్యవహార శైలి ద్వారా మంచి అవకాశాలు పొందుతారు, కానీ పక్కవారి మీపై దుష్ప్రభావం పడేలా చెడు ప్రచారం చేయవచ్చు మీరు కాస్త జాగ్రత్త వహించాలి. మీ కుటుంబం ప్రేమ భరితమైన, ఆనందకర వాతావరణం లో ఉంటుంది. గ్రహ సంచారం అంత అనుకూలంగా లేనందున అన్ని రంగాల వారు ఆచి తూచి అడుగుల వేయడం మంచిది. అన్ని వ్యాపారాలలో ఆశించిన లాభాలు రావు. కార్మిక - కర్షకులకు అంత మేలు చేసే కాలం కాదు. విద్యార్థులకు కష్టం చేత విజయం సాధిస్తారు. షేర్ మార్కెట్ లాభించదు. మీ పరిశ్రమ, సమర్థత, మరియు ప్రతిభ మీకు మరింత గౌరవాన్ని తెస్తాయి

**2025 జూన్** – ఊపిరితిత్తులు, ఛాతీ సమస్యలు, మరియు అధిక రక్తపోటు వల్ల కొంత అస్వస్థత అనుభవించే అవకాశం ఉంది. ఈ ఆరోగ్య సమస్యలను తగ్గించడానికి ఆహార నియమాలు మరియు వ్యాయామం పాటించడం అవసరం. ఈ మాసం భూ స్థిరాస్తుల విక్రయం లేదా కొనుగోలు వల్ల

లాభదాయకంగా ఉంటుంది. విద్యార్థులకు శ్రమచేత విజయం లభిస్తుంది.  సమయోచిత నిర్ణయాలు తీసుకోవడం ద్వారా మంచి ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చు. కుటుంబ ఆరోగ్యంపై జాగ్రత్త వహించండి. ఆదాయానికి మించిన ఖర్చులు చేయరాదు. షేర్ మార్కెట్ లాభించదు.

**2025 జూలై** - ఈ నెలలో అదనపు వ్యయాలు, తీవ్ర పోటీ, లేదా పని వత్తిడి వలన ఒడిదుడుకులు రావచ్చు. ప్రభుత్వ ఆదేశాలు లేదా నిబంధనలలో మార్పులు మీ వ్యాపార లేదా ఉద్యోగ కార్యకలాపాలపై ప్రభావం చూపవచ్చు. వీటిని అర్థం చేసుకుని, ప్రణాళికను మార్చుకోవడం అవసరం. విద్యార్థులు స్వల్ప శ్రమచే విజయాన్నీ సాధిస్తారు. వ్యాపారాలలో అనుకోకుండా అడ్డంకులు వస్తాయి. అయినా ధైర్యంగా ముందుకు సాగితే విజయం సాధిస్తారు. ఆరోగ్యాలు కుదుటపడతాయి. నూతన గృహనిర్మాయత్నాలు ఫలిస్తాయి. స్థిర - చర ఆస్తులు సంపాదిస్తారు. షేర్ మార్కెట్ కొంత లాభిస్తుంది. ముందు చూపుతో మరియు చక్కటి ఆలోచనలతో, మీరు మీ ఉద్యోగం లో వచ్చే ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించగలుగుతారు.

**2025 ఆగస్టు** - ఈ మాసం మీరు చేసిన కృషికి అనుగుణమైన ఫలితాలు పొందుతారు. ఉద్యోగస్థులు ఈ మాసంలో ప్రమోషన్, పెరిగిన జీతం, లేదా నూతన అవకాశాలు పొందే అవకాశం ఉంది. ఇది వారికి ఆర్థిక స్వాతంత్ర్యం మరియు వ్యక్తిగత గౌరవాన్ని అందిస్తుంది. అన్ని వ్యాపారాలు మంచి లాభాలనిస్తాయి. కావున అధిక పెట్టుబడులు పెట్టి మంచి లాభాలను పొందవచ్చు. కార్మికులు మంచి ఆర్థిక పరిపుష్టతను సంతరించుకుంటారు. విద్యార్థులు పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధిస్తారు. రాజకీయ నాయకులుల ఎంతో వృద్ధిలోకి వస్తారు. షేర్ మార్కెట్ మంచి లాభాలనిస్తుంది. పెట్టుబడులు, లాభదాయకమైన లావాదేవీలు, లేదా ఆదాయ మార్గాల విస్తరణ వల్ల మీ ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది.

**2025 సెప్టెంబర్** - ఈ మాసంలో మీరు చేసే ప్రయాణాలు, వ్యక్తిగతంగా లేదా వృత్తి పరంగా, చాలా ఫల ప్రదంగా మరియు ఆనందకరంగా ఉంటాయి. విద్యార్థులు స్వల్ప శ్రమచే మంచి ఫలితాలను పొందగలరు. మంచి ర్యాంకులు సాధించగలరు. మీ కుటుంబ సభ్యులు విద్య, వృత్తి, లేదా వ్యక్తిగత జీవితంలో విజయాలను సాధిస్తారు. మీరు ఈ నెలలో శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ఆస్వాదిస్తారు. సౌఖ్యం, శాంతి, మరియు ప్రశాంతత మీ జీవితంలో మేలును తీసుకొస్తాయి. ఈ మాసం మీరు ఆర్థికంగా స్థిరంగా ఉండడంతో పాటు విలాసవంతమైన జీవనాన్ని ఆస్వాదిస్తారు. ఇది కుటుంబానికి మరింత ఆనందాన్ని మరియు సౌకర్యాన్ని అందిస్తుంది. షేర్ మార్కెట్ మంచి లాభాలనిస్తుంది.

**2025 అక్టోబర్** - ఈ మాసంలో వైద్య రంగంలో ఉన్నవారికి ఈ నెల అద్భుత అవకాశాలు తెస్తుంది. ప్రత్యేకమైన గుర్తింపు, వృద్ధి మరియు ప్రోత్సాహం పొందే సమయం. అహంభావాన్ని తగ్గించి, మీరు మీ లక్ష్యాల వైపు స్పష్ట దృష్టితో దూసుకుపోగలుగుతారు. సహకారాన్ని, సహనాన్ని ప్రదర్శించడం ద్వారా మీరు మరింత విజయవంతం కావచ్చు.ఉద్యోగులు  ఒతిత్తంని ఎదుర్కొంటారు. విద్యార్థులు

శ్రమచేయనిదే విజయం సాధించలేరు. రాజకీయ నాయకులకు అనుకూలం కాదు. షేర్ మార్కెట్ లాభిస్తుంది. మీ నైతిక విలువలు మరియు నిష్పక్షపాత నిర్ణయాలు మీకు గౌరవాన్ని తీసుకురాగలవు.

**2025 నవంబర్** - ఈ నెలలో మీరు జ్ఞాన సముపార్జన పై దృష్టి సారిస్తారు. కొత్త విషయాలు నేర్చుకోవడం ద్వారా మీ విద్య లేదా కెరీర్ అభివృద్ధి మరింత మెరుగవుతుంది. మీరు పాజిటివ్ దృక్పథంతో ఈ మాసం గడుపుతారు. ఈ మాసం మీరు తలపెట్టిన కార్యక్రమాలు లేదా ప్రాజెక్టులు విజయవంతమవుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యార్థులు పరీక్షల్లో, పోటీ పరీక్షల్లో, లేదా కెరీర్-ఆధారిత కార్యక్రమాల్లో విజయం సాధిస్తారు. వారి కృషి మరియు పట్టుదలకు మంచి ఫలితాలు లభిస్తాయి. షేర్మార్కెట్ మామూలు లాభాలనిస్తుంది.

**2025 డిసెంబర్** - ఈ మాసంలో మీరు చేపట్టిన ప్రాజెక్టులు మరియు పనులు సమయానికి పూర్తవుతాయి. మీ సమర్థత, పట్టుదల, మరియు నిర్వహణా నైపుణ్యాలు ఈ విజయానికి దోహదం చేస్తాయి. గత నెలలద్వారా కలిగిన క్లిష్టతలు తొలగిపోతాయి. ఋణాలు తీర్చివేయడం జరుగుతుంది. అన్నిరంగాల వ్యాపారాలు లాభాలనిస్తాయి. సవాళ్లను ఎదుర్కునే మీ తత్వం మెరుగైన ఫలితాలను అందిస్తుంది. మీరు ఉద్యోగ విషయంలో ముందడుగు వేస్తారు. ఇది ప్రమోషన్, నూతన బాధ్యతలు, లేదా వృద్ధి చెందిన గుర్తింపు రూపంలో ఉండవచ్చు. విద్యార్థులకు పోటీపరీక్షలలో విజయం సాధిస్తారు. రాజకీయ నాయకులకు పదోన్నతులు, ఆరంభించిన పథకాలు అనుకూలంగా ఉంటాయి. షేర్ మార్కెట్ లాభిస్తుంది.. మీ పనితీరు మరియు వ్యక్తిత్వం చుట్టూ ఉన్నవారిపై గొప్ప ప్రభావం చూపుతాయి. మీ శారీరక ఆరోగ్యం ఈ మాసంలో అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యంతోపాటు మీరు మానసిక ప్రశాంతతను కూడా ఆస్వాదిస్తారు.

**2026 జనవరి** - ఈ మాసం మీ శారీరక మరియు మానసిక ఆరోగ్యం మంచి స్థాయిలో ఉంటుంది. మీరు ఆరోగ్యకరమైన జీవన శైలి పాటిస్తే మరింత ఉత్తమ ఫలితాలను పొందవచ్చు. మీరు కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో సాన్నిహిత్య విహార సమయాన్ని గడుపుతారు. విద్యార్థులకు ఈ మాసం అభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది. స్వల్పశ్రమచే మంచి ర్యాంకులు పొందగలరు వారు కొత్త కోర్సులు, పోటీ పరీక్షలు, లేదా కెరీర్ అవకాశాలు పొందుతారు. కార్మికులు ఆర్థికంగా మంచిస్థితిలోకి వచ్చే అవకాశాలున్నవి. షేర్ మార్కెట్ అంతగా లాభించదు

**2026 ఫిబ్రవరి** - మీరు ఈ మాసంలో విద్యా అభ్యాసం, పఠనం, లేదా నూతన నైపుణ్యాల అభ్యాసం పై దృష్టి సారిస్తారు. ఇది వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ నెలలో మీరు పూజలు, యాగాలు, లేదా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇంట్లో శుభకార్యాలు నిర్వహించడం ద్వారా కుటుంబంలో ఆనందకర వాతావరణం నెలకొంటుంది. మీరు ఉద్యోగం లో సాధారణ విజయాలు సాధిస్తారు. శుభకార్యములకు ఆర్థిక వ్యయం ఈ మాసంలో ముఖ్యాంశంగా నిలుస్తుంది. విద్యార్థులకు

శ్రమచేత విజయం సాధిస్తారు. కుటుంబ ఆరోగ్యం గూర్చి జాగ్రత్త పడాలి. షేర్మార్కట్ అంతగా లాభించదు.

2026 మార్చి - ఈ మాసంలో గ్రహ స్థితి మీ అనుకూలంగా ఉంటుంది. మీరు ఈ నెలలో శారీరకంగా, మానసికంగా, మరియు భావోద్వేగంగా ఉత్సాహంగా ఉంటారు. మీరు సామాజిక కార్యక్రమాల్లో కీలక పాత్ర వహిస్తారు. మీ నాయకత్వ లక్షణాలు మరియు సానుకూల దృక్పథం ఇతరులపై మంచి ప్రభావం చూపుతాయి. కొత్త ఆస్తులు లేక వాహనాల కొనుగోలుకు ఋణాల వైపు వెళ్ళవలసి రావచ్చు. ఉద్యోగులకు పనివత్తిడి పెరుగుతుంది. విద్యార్థులు కష్టం మీద ఫలితం వస్తుంది. షేర్ మార్కెట్ లాభించదు.

పరిహారాలు

1. శ్రీ రుద్రాభిషేకం చేయించండి లేక వేలైనన్ని సార్లు దేవాలయం లో పాల్గొనండి.

2. విద్యార్థులకు శ్రీ దక్షిణామూర్తి స్తోత్రం 9 సార్లు - పారాయణం చేయించండి.

3. భగవద్గీత 2-12-15 అధ్యాయాలు పారాయణం చేయించండి.

4 . శ్రీ సుదర్శన శతకం పారాయణం చేయించండి.

5 . శ్రీ హయగ్రీవస్తోత్రం విద్యార్థులకు - 18 సార్లు పారాయణం నెలకు ఒకసారి చేయించండి.

ఈ రాశి వారు జీవితం లో శుభములు పొందుటకు పారాయణం చేయవలసిన మంత్రం "ఓమ్ నమో భృగురామాయ నమః " అనే మంత్రాన్ని రోజు 108 సార్లు పారాయణం చేసిన అన్ని గ్రహ బాధలు తొలగి శుభమును పొందగలరు.

పంచాంగ కర్త : డా భువనగిరి మురళీ కృష్ణ శర్మ సిద్ధాంతి . నార్త్ కరోలినా . 3365176268.